

## సూర్యాపేట కలెక్టర్ కు జిల్లా అధికారుల శుభాకాంక్షలు

సూర్యాపేట:ప్రజా కలం జిల్లా బ్యూరో, జనవరి 26

సూర్యాపేట జిల్లా కలక్టర్ యస్. వెంకట్రావ్ ను అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినందుకు గాను బెస్ట్ ఎలక్ట్రారల్ ప్రాక్టీస్ అవార్డు 2024 అవార్డు ను రాష్ట్ర గవర్నర్ తమిళ సై చేతుల మీదుగా పురస్కారం అందుకోవడంజరిగింది. ఈ నేపథ్యంలో అదనపు కలెక్టర్లు సి పి ప్రియాంక, ఏ. వెంకట్ రెడ్డి తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రతినెల జీతం పేద ప్రజలకు అంకితం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి 26 (గా ప్రజా కలం ప్రతినిధి) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఈరోజు ఉదయం 8 గంటలకు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య రిపబ్లిక్



డే సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో పేద విద్యార్థులకు ఆయన యొక్క నెల మొదటి జీతం తో పరీక్ష ప్యాడ్లు అందించారు ప్రతి నెల జీతంతో ఆలేరు నియోజకవర్గం లోని పేద ప్రజలకు సేవ చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆలేరు ఎంపీపీ గంధ మల్ల అశోక్ రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షులు జనగామ ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్ట బొమ్మల సాగర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కొండ రోజు వెంకటేశ్వర్ రాజు మండల టౌన్ పార్టీ నాయకులు M Aఎజాజ్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తలను ఎల్లప్పుడూ కాపాడుకుంటాను

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, జనవరి 26



కార్యకర్తలకు అండగా ఉండి అనునిత్యం అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే , నియోజకవర్గ ఇంచార్జి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతు ఎట్టిపరిస్థితుల్లోనూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే ,హుజుర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. 75 గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాలలో బి.అర్.యస్ పార్టీ బడుగు బలహీన వర్గాల , రైతుల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. సాగర్ ఆయకట్టు పరిధిలో పంటపొలాలకు నీరు అందివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టి యస్ పి యస్ సి మెంబెర్ గా పాల్వాయి రజని

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, జనవరి 26



సూర్యాపేట జిల్లా కు చెందిన పాల్వాయి రజని కుమారి కి టి యస్ పి యస్ సి మెంబెర్ గా అవకాశం దక్కింది. హైదరాబాద్ లో మున్సిపల్, కమిషనర్ గా పనిచేస్తున్న ఈమె 2004 లో సూర్యాపేట లో టి డి పి తరుపున ఎవెమ్మల్యే అభ్యర్థి గా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం బి జె పి పార్టీలో చేరారు.ఇటీవల ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విధేయతగా ఉండడంతో ఈ పదవి లభించడంతో ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలియజేసారు.

## గిరిజన కుసుమాలు అన్ని రంగాలలో వికశించాలి

మఠంపల్లి:ప్రజాకలం ప్రతినిధి, జనవరి 26

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల పరిధిలోగల గుర్రంబోడు గిరిజన ఆశ్రమ పాఠశాలలో 75 వ




గణతంత్ర వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బర్మావత్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కృష్ణతండా సర్పంచ్ రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన తాండలలో ఉండే గిరిపుత్రులకోసం గిరిజన ఆశ్రమపాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి ఆర్ అంబెత్కర్ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. అనంతరం క్రీడా పోటిల్లో గెలుపొందిన విద్యార్థి, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బద్రు తండాకు చెందిన పలువురు పెద్దలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



హన్మకొండ జనవరి 26 ప్రజా కలం జిల్లా ప్రతినిధి

75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతో కలిసి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని గురించి వివరిస్తూ కీలకోపన్యాసం చేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జి డబ్ల్యూఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా , అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ఎం. ఏ. బారీ, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా అధికారులు, పుర ప్రముఖులు కలెక్టర్ ను కలిసి పరస్పరం గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులకు శాలువాలతో సన్మానించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ సిక్తా పట్నాయక్, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జీ ప్రశంసాపత్రాలు బహూకరించారు.

ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకొని పలు గీతాలకు తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అద్భుతంగా నృత్యాలను ప్రదర్శించి ఔరా అనిపించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మహాత్మా గాంధీ, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసిన అనంతరం త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. వివిధ పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్స్ ను అందజేశారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, తదితరులు పాల్గొన్నారు.

## 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న యం పి పి పార్వతి కొండానాయక్



మఠంపల్లి:ప్రజాకలం ప్రతినిధి,జనవరి 26 సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంపీపీ మూడవత్ పార్వతి కొండా నాయక్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని ఎంఈఓ కార్యాలయం , ఎమ్మార్వో కార్యాలయం , అగ్రికల్చరల్ , సంఘమిత్ర , మిషన్ భగీరథ తాగునీటి శుద్ధి కేంద్రాలలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలకు వచ్చిన రోజుగా జరుపుకుంటాం. ప్రతి సంవత్సరం జనవరి 26 ను భారత గణతంత్ర దినోత్సవంగా మనం జరుపుకుంటామని పేర్కొన్నారు . మొదటి స్వతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ ప తాకాన్ని పైకి ఎగరవేసి బ్రిటిష్ జెండాను కిందికి దించడం బ్రిటిష్ పాలన అంత మొందించడాన్ని, భారత స్వీయ పాలన ఆరంభాన్ని, నవభారత ఆవిర్భావాన్ని సూచిస్తుందన్నారు .దాదాపు 200 సంవత్సరాల బ్రిటిష్ వలసవాద పాలన తర్వాత 15 ఆగస్టు 1947న మన దేశానికి స్వతంత్రం సిద్ధించినప్పటికీ 1935లో బ్రిటిష్ పాలనలో రూపొందించిన భారత ప్రభుత్వ చట్టమే అమలులో ఉండేదని కాగా దేశ స్వతంత్ర అనంతరం రాజ్యాంగ సభ ద్వారా నవంబర్ 26 1949న ఆమోదించబడిన భారత రాజ్యాంగం మాత్రం 26 జనవరి 1950 నుండి అమల్లోకి వచ్చిందన్నారు . జనవరి 26 న గణతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జాతీయ పండుగల జరుపుకుంటున్నామని ఎంపీపీ మూడవత్ పార్వతి కొండ నాయక్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మార్వో మంగ, ఎంపీడీవో జానకి రాములు, ఎంపీ ఓ ఆంజనేయులు, ఆర్ ఐ గిరి ప్రసాద్,ఏపీవో ఉమా, ఎంపీటీసీలు నాగిరెడ్డి, ప్రభుదాస్, సైదమ్మ, మాజీ ఎంపీటీసీలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది , సంఘ బంధం అధ్యక్షురాలు బుజ్జి, సీసీలు, వివో ఏలు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త దొనబండ తండా అంగన్వాడి స్కూలుకు కుర్చీలను బహూకరించిన రమేష్ నాయక్



మఠంపల్లి:ప్రజాకలం ప్రతినిధి, జనవరి 26:సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం కొత్త దొనబండ తండా గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రం కు బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు బాణోతు రమేష్ నాయక్ కుర్చీలను దాతగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలను, అంగన్వాడి కేంద్రానికి పంపించాలని, తద్వారా అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు చదువుతోపాటు, పోషక విలువలు కలిగిన ఆహారం అందిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. అంగన్వాడి కేంద్రం కు వచ్చే గర్భిణి స్త్రీలకు ఉపయోగపడేలా, వారు కూర్చోవడానికి కుర్చీలను బహుకరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాణోతు విజయ బాల నాయక్, అంగన్వాడి టీచర్ సంతోషి కుమారి, ఉప సర్పంచ్ పాండు నాయక్, వార్డ్ నెంబర్లు బాణోతు భీముడు నాయక్, లాలు నాయక్ ,రాములు ,బాలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజా, అంగన్వాడి ఆయా సక్రీ, ఆశా వర్కర్ లక్ష్మి, చిన్నోడు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడూరు మండలంలో ఘనంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

అడ్డగూడూరు జనవరి 26: అడ్డగూడూరు మండల కేంద్రంలో 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా అడ్డగూడూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చంద్రమౌళి,పోలీస్ స్టేషన్లో ఎస్సై నాగరాజు, తహశీల్దార్ కార్యాలయంలో శేషగిరిరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ప్రవీణ్ కుమార్, సెయింట్ విన్సెంట్ పల్లోటి స్కూల్ విద్యార్థులు, అధ్యాపకులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు..గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ త్రివేణి, జాతీయ జెండా ఆవిష్కరించారు,పలు యూనియన్ అధ్యక్షులు,పార్టీ కార్యాలయలలో పార్టీల అధ్యక్షులు ,ప్రజా



ప్రతినిధులు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు కార్యకర్తలు యూనియన్ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి 26 ( ప్రజా కలం ప్రతినిధి) యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని కాచారం జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్లో 75వ గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ కొండం అరుణ అశోక్ రెడ్డి ఎంపీటీసీ ఎడ్ల సుగుణ రామ్ రెడ్డి ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు విద్యార్థి విద్యార్థులు చదివే



ముఖ్యంగా భావించి విద్యార్థి దశ నుంచే మంచి నేర్చుకొని మంచిని అలవర్చుకొని తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గ్రామ పెద్దలను తోటి విద్యార్థిని విద్యార్థులతో సత్ప్రవర్తన మెలిగి విద్యనభ్యసించి గ్రామానికి మంచి పేరు తేవాలని రాబోయే తరంలో మీరంతా డాక్టర్లుగా లాయర్లుగా ఐఏఎస్ ఐపీఎస్ లుగా ఎదగాలని జిల్లా రాష్ట్రం పేరు తేవాలని వాళ్లు విద్యార్థులకు సూచించారు కార్యక్రమంలో పుట్ట శీను ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు హై స్కూల్ ఇన్చార్జి హెడ్మాస్టర్ రమేష్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు యువకులు గణతంత్ర వేడుకల్లో సంతోషాన్ని వెలిబుచ్చుకొని ఒకరికొకరు స్వాగతం తెలుపుకొని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నాలుగవ బెటాలియన్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి

హన్మకొండ జనవరి 26 ప్రజా కలం జిల్లా ప్రతినిధి



మామునూరు నాలుగో బెటాలియన్ ఆవరణలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కమాండెంట్ శ్రీ డి శివప్రసాద్ రెడ్డి గారు మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం వివిధ సందర్భాలను పురస్కరించుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన పతకా లను, ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను, విద్యార్థులకు మిఠాయి పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సిబ్బందికి 75 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని ఇప్పుడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్రాలు ఎందరో త్యాగధనుల కృషి ఫలితం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీనివాసరావు, రాంబాబు, ఆర్ఐలు శోభన్, రాజిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, అశోక్ దయాశీల, అధికారులు, మినిస్టీరియల్ స్టాఫ్, వైద్య సిబ్బంది, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బూడిద నాగరాజు

బోనగిరి జిల్లా జనవరి 26 (ప్రజా కలం ప్రతినిధి) యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని యాదగిరి పల్లి జడ్పీ హైస్కూల్ లో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బూడిద నాగరాజు సామాజిక కార్యకర్తగా ఆయన యాదగిరి పల్లె హై స్కూల్ వేడుకల్లో పాల్గొని విద్యార్థిని విద్యార్థులు కల్చర్ ప్రోగ్రాం పోటీల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు 15 వేల రూపాయలు విలువగల ఆట వస్తువులు డీజే సౌండ్ సిస్టం బాక్సులు 5000 రూపాయలు విలువగల స్టడీ మెటీరియల్ బహూకరణ చేసినాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి పౌరులు విద్యార్థులంతా



మంచి క్రమశిక్షణతో తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించి పై చదువులు చదువుకుంటూ డాక్టర్లుగా లాయర్లుగా ఐఏఎస్ ఐపీఎస్ లుగా రాణించాలని భావితరాల బావి భారత పౌరులుగా రాబోయే తరానికి మంచి ఆదర్శంగా నిలవాలని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు విద్యార్థినిలకు అండగా ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ హై స్కూల్ హెడ్మాస్టర్ ఎస్ సత్యనారాయణ స్కూల్ యాజమాన్యంతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల గణేష్ బీజేపీ పార్టీ నాయకులు ఆచకొండ జానకిరామ్ చిత్తర్ల కృష్ణ గౌడ్ యాకల రాజు గౌడ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

### అడ్డగూడూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా కడియం సంజీవ

అడ్డగూడూరు జనవరి 26 (ప్రజా కలం ప్రతినిధి )

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో శుక్రవారం నాడు విలేకరులు అందరూ కలిసి సమావేశమై నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కడియం సంజీవను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షలు కడియం సంజీవను శాలువతో సన్మానించిన కమిటీ సభ్యులు , అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కడియం సంజీవ మాట్లాడుతూ అడ్డగూడూరు ప్రెస్ క్లబ్ అభివృద్ధి కొరకై నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు, నా మీద నమ్మకంతో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రెస్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు, అడ్డగూడూర్ ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులుగా విద్య సాగర్, కడియం నాగయ్య, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులుగా పగెడపల్లి శివ, మంటిపల్లి సతీష్, ప్రధాన కార్యదర్శిగా దాసరి బాలకృష్ణ, సహాయ కార్యదర్శిగా బైరెడ్డి సందీప్ రెడ్డి, కోశాధికారిగా చింత పరశురాములు గా నియమితులయ్యారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు రాజశేఖర్, వెంకన్న, మల్లయ్య చారి, అనిల్, రమేష్, కనకయ్య, మల్లేష్, మహేష్, వెంకటేష్, రమేష్, సుధాకర్,సైదులు, వెంకన్న, రవికళ , బద్రి, రాజు, భాస్కర్, రవి, ఉపేందర్, పరశురాం, నరసింహ, సందీప్, వెంకటేష్ , కళ్యాణి తదితరులు పాల్గొన్నారు





# విద్యార్థులకు ఉచితంగా విద్యాసామాగ్రిల పంపిణీ

ప్రజాకలం సంగారెడ్డి జిల్లా జనవరి 26 : నారాయణఖేడ్ కల్లేరు మండలం మాసంపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గ్రామానికి చెందిన నారాయణఖేడ్ తాలూకా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రమేష్ జన్మదిన సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన క్రీడాల్లో విజేతలుగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మారుమూల గ్రామంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు రాజు సర్పంచ్ గోపాల్ నెంబర్లు శీను శంకర్ స్థానిక పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు అభ్యాస దీపికలు

ప్రజాకలం ప్రతినిధి జనవరి 26 : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల,కస్తుర్బా గాంధీ బాలికల పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఉన్నత పాఠశాలలో 2001-2002 విద్యా సంవత్సరం లో పదవ తరగతి



చదువుకున్న పూర్వవిద్యార్థులు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 65 మంది విద్యార్థి, విద్యార్థులకు,కస్తూర్బా గాంధీ పాఠశాలలో 42 మంది బాలికలకు పరీక్ష ప్యాడ్ లు పెన్నులు పంపిణి చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల లో ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కలర్ పెన్సిల్ బాక్స్ లను అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు 2001-02 బ్యాచ్ పూర్వవిద్యార్థుల తరుపున జిల్లా పరిషత్ పాఠశాలలో ఈ ఏడాది పది ఫలితాల్లో టాప్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని విద్యార్థి కి రూ.10,000/-లను ఆగస్ట్ 15 రోజున బహుకరిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం అంజయ్య, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం లు అంజయ్య, విట్టల్, ఎస్ఓ దీపిక,పూర్వ విద్యార్థులు విట్టల్,నారాయణ, నరేష్, మొగులప్ప, శివ ప్రసాద్, జనార్ధన్,హన్మంత్ రావు,రమేష్, గోపాల్, సాయిరాం శెట్కార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## బి ఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు తూర్పు రాంరెడ్డి ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

ప్రజాకలం జనవరి 26 : మెదక్ జిల్లా రేగోడ్ మండల బి.ఆర్ ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు, ప్యారారం గ్రామ మాజీ అధ్యక్షులు తూర్పు రాంరెడ్డి గత కొద్దిరోజులు గా అనారోగ్యం తో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసు కొని కుటుంబ సభ్యులకు నేను మీకు అండగా ఉంటానని భరోసానిచ్చారు.ఎమ్మెల్యే వెంట బిఆర్ ఎస్ నాయకులు పట్లోళ్ళ జైపాల్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి,నారాయణ,పైతర సాయికుమార్,కాశినాథ్ స్వామి,వీరారెడ్డి, విజయ్ కుమార్, లక్ష్మీకాంత్, వినోద్ కుమార్, సుంకె రమేష్,భూంరెడ్డి, ఎంపిటిసి గొల్ల నర్సింలు, చంద్రశేఖర్, సర్పంచ్ లు పూలమ్మ కిష్టయ్య నర్సింలు తుకారాం నాయక్ సిద్ధారెడ్డి,గ్రామ అధ్యక్షులు నర్సింగ్ రావు,మారుతీ రావు, గురునాథ్ రెడ్డి, నాగయ్య స్వామి సంగారెడ్డి విద్యా కామిటి చైర్మన్ భుమయ్య, యువ నాయకులు సంతోష్ రఘునాథ్,రజిని కాంత్, నర్సింగ్ రావు,నర్సింహా రెడ్డి శేఖర్,శ్రీకాంత్, బషీరామ్, శ్రీను గోపాల్,యాదగిరి, హన్మంతు, రాజు, అశోక్ మోష పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముంబైలో విశాలాంధ్ర సంఘంచే గణతంత్ర దినోత్సవం

ముంబై:(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 26

ముంబై తూర్పు మలాడ్ లొగల విశాలాంధ్ర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరపారు. ఇట్టి కార్యక్రమానికి గోరేగావ్, ప్రేమ్ నగర్ ఆంధ్ర అంబేడ్కర్ యువజన సంఘం కోశాదికారి నాగాబత్తుల వెంకటేశ్వరరావు ప్రముఖ అథితిగా విచ్చేశారు. సంఘం ప్రాణంగంలో వారి హస్తములచే జాతీయ పతాకావిష్కరణ జరిపారు. అనంతరం విశాలాంధ్ర సంఘంచే సభ నిర్వహించారు. దానికి సంఘం సలహాదారులు గోగి కేశవరావు అధ్యక్షతన జరపగా, సంఘం అధ్యక్షులు సరిల్ల బాబు గౌరవ అధ్యక్షులుగా వ్యవహరించారు. సభ ఆరంభంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్ అంబేడ్కర్ చిత్రపటానికి సరెల్ల బాబు పూలమాల వేసి నివాళి అర్పించారు. గణతంత్రం యొక్క విశిష్టతలు సమావేశంలో వక్తలు తెలియజేశారు. చివర్లో పిల్లలకు మితాయిలు పంచారు. సభ ఉల్లాసం ఉత్సాహంగా జరిగింది.




### బాల్కొండ క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

# రాజ్యాంగ చట్రంలో రాజ్యాంగేతర శక్తులు దూరొద్దు

**- ఇప్పటి వరకు చేసింది చాలు.. ఇకనైనా రాజ్యాంగ స్ఫూర్తికి లోబడి పనిచేసుకోవాలి..**

**- అధికారులకు, కాంగ్రెస్ పార్టీ నేతలకు హితవు పలికిన బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి...**

బాల్కొండ:(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 26 :డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తికి లోబడి ప్రతీ ఒక్కరు పనిచేయాలని, రాజ్యాంగ చట్రంలో కొందరు రాజ్యాంగేతర శక్తులు దూరి ఈ స్ఫూర్తిని చెడగొడుతున్నాయని, ఇకనైనా వారి తీరు మార్చుకోవాలని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి హితవు పలికారు. శుక్రవారం బాల్కొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజర య్యారు. జెండా ఆవిష్కరించిన అనం తరం ఆయన మీడియాతో మాట్లా డారు. స్వతంత్ర భారతావనిలో భారతరాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు ఇదని, డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ నేతృత్వంలో రచించిన రాజ్యాంగం బడుగు బలహీన వర్గాల ప్రజలకు, అట్టడుగు ప్రజలకు కులమతాలకు అతీతంగా అందరికీ కూడా సమాన హక్కులు ఉండాలని లిఖించడబడ్డదే ఈ రాజ్యంగమని వివరిం చారు. ఘనంగా



భారత్ మొత్తం వేడుకగా జరుపుకుంటున్న ఈ సందర్భంలో అంబేడ్కర్ ఇచ్చిన రాజ్యాంగ స్ఫూర్తి సక్రమంగా అమలు చేయబడాలని పిలుపునిచ్చారు. బారతదేశంలోని ప్రతీ ఒక్క పౌరుడికి సమాన హక్కులుండాలుండాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. బాల్కొండలో కూడా రాజ్యాంగ స్ఫూర్తి అమలు కావాలన్నారు. 'ఎవరి అధికారాలు వారికుండాలె. రాజ్యాంగేతర శక్తులు అధికారుల విధుల్లో జోక్యం చేసుకుంటున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. అధికారులకు, రాజ్యాంగేతర శక్తులకు పిలుపునిస్తున్నా. ఇది మంచి పద్ధతి కాదు. అధికారులను వాళ్ల పనులను వాళ్లు చేసుకునేలా చూడాలి. ప్రజలచే గెలిచిన ప్రజాప్రతినిదులు వాళ్ల పనులు చేసుకునే క్రమంలో ఎవరూ అడ్డుకోరాదు.' అని ప్రశాంత్‌రెడ్డి హితవు పలికారు. రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని బాల్కొండ నియోజకవర్గంలో, నిజామాబాద్ జిల్లాలో, రాష్ట్రంలో అదికారులంతా రాజ్యాంగానికి లోబడి వారి వారి విధులు నిర్వర్తించాలని కోరారు. ఈ రాజ్యంగ చట్రంలో రాజ్యాంగేతర శక్తులు దూరొద్దన్నారు. రాజ్యాంగానికి, సమాజానికి ఇది మంచిదికాదన్నారు. కొత్తలో ఏదో తెలియక చేసిండొచ్చు గానీ, రేపటి నుంచి ఇలాంటి పనులు చేయొద్దని హెచ్చరించారు. ఎవరికి వారు రాజ్యాంగ బద్ధంగా విధులు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు వేముల. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పాఠశాల చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముంబై బెస్త సమాజంచే గణతంత్ర దినోత్సవం

ముంబై:(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 26

శుక్రవారం ఉదయం పశ్చిమ గోరేగావ్ లోగల శ్రీపోచమ్మ దేవి మందిరం వద్ద ముంబై తెలుగు బెస్త సమాజ్ (ఎం.టి.బి.ఎస్) ఆధ్వర్యంలో మొదటి సారి 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆరంభంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల్లో మరియు స్థానికంగా ఉన్న బెస్త సమాజ ప్రజలు హాజరైయ్యారు. సభలో ప్రముఖులు మాట్లాడుతూ గణతంత్రం యొక్క విశిష్టతలు ప్రజలకి తెలియజేశారు. భారత రాజ్యాంగం నేటి నుంచి అమల్లోకి ఎలా వచ్చింది, దాని మంచి ఫలితాల్ని వివరిస్తూ దేశాన్ని అఖండంగా ఉంచడానికి రాజ్యాంగం ఎలా తోడ్పడిందో చక్కగా వివరించారు. శ్రీపోచమ్మ గుడి అవర్ణంలో దేశభక్తి వాతావరణం ఏర్పడింది. ఈ సందర్భంగా గణతంత్ర వర్ధిల్లాలి, భారత రాజ్యాంగం వర్ధిల్లాలి, భారత్ మాతాకీ జై అంటూ సంఘ సభ్యులు నినాదాలు చేశారు.



## గుండాలలో ఘనంగా 75వ ఘనతంత్ర దినోత్సవం వేడుకలు

### వేడుకలకు హాజరైన స్థానిక ప్రజా ప్రతినిధులు,స్థానిక పంచాయతీ అధికారులు







ప్రజాకలం ప్రతినిధి ఎటపాక జనవరి 26:మండలం పరిధిలోని గుండాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సెక్రటరీ వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరణ చేయగా, గుండాల పినపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరణ చేయడం జరిగింది... ఈ కార్యక్రమం అనంతరం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా యంపీటీ సీ గొంగడి రామిరెడ్డి , సర్పంచ్ గుండి సీతాలక్ష్మి , ఉపసర్పంచ్ తోట శశి కుమార్,పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వర్లు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ,ప్రముఖ న్యాయవాది అవులూరి సత్యనారాయణ,మాట్లాడుతూ ఎందరో మహానీయుల త్యాగం పలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, సాంఘీక, ఆర్థిక, రాజకీయ న్యాయం జరిగినప్పుడే అందరికీ సమాన అవకాశాలు దక్కుతాయని భావించిన ప్రపంచ మేదావి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ సర్వ సత్తాక, సార్వభౌమ, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర, రాజ్యాన్ని నిర్మించాలని. 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు శ్రమించి ఎన్నో నిద్ర లేని రాత్రులు గడిపి భారత రాజ్యాంగాన్ని రచించారని. తను రాసిన రాజ్యాంగ రచనను 1949 నవంబర్ 26 న సమర్పించారు. దానిని భారత ప్రభుత్వం 1950 జనవరి 26 ఆమోదించిన సందర్భంగా ఈరోజు గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని, భారత రాజ్యాంగ వల్ల విద్య, ఉద్యోగ, రాజకీయ రంగంలో రిజర్వేషన్లు, ఓటు హక్కు, జీవించే హక్కు, సమానత్వం హక్కు, ఇలా ప్రజల కోసం ఎన్నో హక్కులను రాజ్యాంగంలో పోందుపరిచారని. అంబెడ్కర్ చేసిన సేవలను గుర్తు చేశారు. వారి త్యాగ స్ఫూర్తితో గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యం పి టీ సీ గొంగడి రామిరెడ్డి,సర్పంచ్ గుండి సీతా లక్ష్మి,ఉప సర్పంచ్ తోట శశి కుమార్,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు , వార్డు సభ్యులు ఎర్రగొర్ల నర్సింహా రావు, రేగలగడ్డ వీరమ్మ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, పాఠశాల చైర్మన్ గంటా కొండమ్మ,మాజీ ఉపసర్పంచ్ యేసుపాక వెంకటేశ్వర్లు, రాసాల నరసయ్య, రాసాల సాయిబాబు, నావల్లి రమేష్,పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ వాలెంటీర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలు అందించిన పోలీసులకు సేవాపథకాలు

సూర్యాపేట:ప్రజా కలం జిల్లా ప్రతినిధి, జనవరి26

ఉత్తమ సేవలు అందించిన పోలీసు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో సేవా పతకాలు అందిస్తుంది. సూర్యాపేట జిల్లా పతకాలు నుండి 22 మంది పోలీస్ అధికారులు ఎంపికైనారు. అతి వుత్కృష్ట సేవా పతకానికి ముగ్గురు, వుత్కృష్ట సేవా పతకానికి ముగ్గురు, సేవా పతకానికి 16 మంది ఎంపికైనారు. వీరికి ఈరోజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలక్టర్, ఎస్పి గార్లు అవార్డులు అందించారు.



– అతి వుత్కృష్ట సేవా పథకం పొందిన పోలీసు సిబ్బంది.

1.ఎల్ .గోపి నాయక్, హెచ్ సి తుంగతుర్తి.
2.కె.నగేష్ వర్మ, హెచ్ సి మోతే
3.పి .సాగర్ రావు, హెచ్ సి కోదాడ టౌన్.

– వుత్కృష్ట సేవా పథకం పొందిన పోలీసు సిబ్బంది.

1.జి .రాములు, హెచ్ సి హుజుర్ నగర్
2. బాబర్ అలీ, పిసి తుంగతుర్తి
3.శ్రీనివాసులు, పిసి మద్దిరాల

తెలంగాణ రాష్ట్ర పోలీసు సేవా పతకం. రాష్ట్ర అవతరణ దినోత్సవం 2023 కు ఎంపిక.

1. ఆర్ . కనకరత్నం, ఏ యస్ ఐ చివ్వెంల
2.ఎం . వెంకయ్య, ఏ యస్ ఐ డీసీర్బ్
3.బి . హనుమాన్, ఏ యస్ ఐ , స్పెషల్ బ్రాంచ్.
4. కె .పోతులరు చారి, ఏ యస్ ఐ కోదాడ టౌన్.
5.బి . ఆనంద్ నాయక్, ఏ యస్ ఐ మెల్లచెరువు.
6.బి . లింగా రెడ్డి, ఏ ఆర్ యస్ ఐ , అర్మడ్ రిజర్వ్.
7.యస్ . గోవర్ధన్, హెచ్ సి చివ్వెంల
8.ఎం . హుస్సేన్, హెచ్ సి కోదాడ టౌన్

పోలీసు సేవా పతకం నూతన సంవత్సరం 2023 కు ఎంపిక.

1.ఎండీ.జహింగిర్, యస్ ఐ సీసీస్ సూర్యాపేట.
2. ఏ .సైదులు, ఏ యస్ ఐ నేరేదుచర్ల.
3.జి . వెంకన్న, ఏ యస్ ఐ చివ్వెంల
4.వి . వెంకన్న, ఏ యస్ ఐ సూర్యాపేట రూరల్.
5.ఏ .శ్రీనయ్య, ఏ ఆర్ యస్ ఐ అర్మడ్ రిజర్వ్
6. డి.భగవాన్, హెచ్ ఉత్తమ సేవలు అందించిన పోలీసు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో సేవా పతకాలు అందిస్తుంది. ఈ పతకాలు జిల్లా నుండి 22 మంది పోలీస్ అధికారులు ఎంపికైనారు. అతి వుత్కృష్ట సేవా పతకానికి ముగ్గురు, వుత్కృష్ట సేవా పతకానికి ముగ్గురు, సేవా పతకానికి 16 మంది ఎంపికైనారు. వీరికి శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలక్టర్ యస్. వెంకట్రావు,ఎస్పి రాహుల్ హెగ్డే అవార్డులు అందించారు.

– అతి వుత్కృష్ట సేవా పథకం పొందిన పోలీసు సిబ్బంది.

1ఎల్ గోపినాయక్, హెచ్ సి తుంగతుర్తి.
2.కె .నగేష్ వర్మ, హెచ్ సి మోతే
3.పి.సాగర్ రావు, హెచ్ సి కోదాడ టౌన్.

వుత్కృష్ట సేవా పథకం పొందిన పోలీసు సిబ్బంది.

1.జి .రాములు, హెచ్ సి హుజుర్ నగర్
2. బాబర్ అలీ, పిసి తుంగతుర్తి
3.శ్రీనివాసులు, పిసి మద్దిరాల

తెలంగాణ రాష్ట్ర పోలీసు సేవా పతకం. రాష్ట్ర అవతరణ దినోత్సవం 2023 కు ఎంపిక.

1. ఆర్ . కనకరత్నం, ఏ యస్ ఐ చివ్వెంల
2.ఎం . వెంకయ్య, ఏ యస్ ఐ , డీసీర్బ్
3.%దీ%. హనుమాన్, ఏ యస్ ఐ , స్పెషల్ బ్రాంచ్.
4. కె .పోతులరు చారి, ఏ యస్ ఐ కోదాడ టౌన్.
5.బి . ఆనంద్ నాయక్, ఏ యస్ ఐ మెల్లచేరువు.
6.బి . లింగా రెడ్డి, ఏ ఆర్ యస్ ఐ %×%, అర్మడ్ రిజర్వ్.
7.యస్ . గోవర్ధన్, హెచ్ సి చివ్వెంల
8.యం . హుస్సేన్, హెచ్ సి కోదాడ టౌన్

పోలీసు సేవా పతకం నూతన సంవత్సరం 2023 కు ఎంపిక.

1.ఎండీ.జహింగిర్, యస్ ఐ సీసీస్ సూర్యాపేట.
2. ఏ .సైదులు, ఏ యస్ ఐ నేరేదుచర్ల.
3.జి . వెంకన్న, ఏ యస్ ఐ చివ్వెంల
4.వి . వెంకన్న, ఏ యస్ ఐ సూర్యాపేట రూరల్.
5.ఏ .శ్రినయ్య, ఏ ఆర్ యస్ ఐ అర్మడ్ రిజర్వ్
6. డి.భగవాన్, హెచ్ సి మోతే
7.వి .రవీందర్ రెడ్డి, హెచ్ సి సూర్యాపేట రూరల్.
8.ఎండీ. అజ్గర్ అలి, అర్వపల్లి.మోతే
7.వి .రవీందర్ రెడ్డి, ఛ్ సి సూర్యాపేట రూరల్. 8.ఎండీ. అజ్గర్ అలి, అర్వపల్లి.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుక

వాజేడు జనవరి 26( ప్రజా కలం ప్రతినిధి) మండల పరిధిలోని అయ్యవారిపేట గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా సర్పంచ్ మడకం బెనిని హాజరై మహనీయులకు పూలమాలలు వేసి,జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎందరో మహానీయుల త్యాగాల ఫలితంగా ఈరోజు మనము స్వేచ్ఛగా జీవిస్తున్నామని, మన రాజ్యాంగం మనకు ఎన్నో రకాల హక్కులు కల్పించిందని వాటి మూలాన సామాన్యులు కానీ స్త్రీలు గాని ఎంతో ధైర్యంగా జీవిస్తున్నారని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి విద్యార్థులు క్రమశిక్షణతో



చదువుకొని మంచి స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ అనిల్, అంగన్వాడి టీచర్ స్వరూప, అబ్బు శ్రీను,రామచంద్ర బాబు, కావిరి వెంకటేష్, దనిశెట్టి రాంబాబు, భార్గవాచారి,కర్రి సురేష్, విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే
## (గణతంత్ర దినోత్సవం)

గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటూ
గుణతంత్ర స్వభావాన్ని మేలుకొలుపుకుందాం
గణతంత్రము అనగా భరత రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినం
గుణతంత్రము అనగా
ధనిక పేద వర్ణ భేదము లేకుండా ప్రతి ఒక్కరు సమానత్వం సౌభ్రాతృత్వం స్వేచ్ఛ స్వతంత్రాలతో జీవించడం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన ఈ రాజ్యాంగం రాయబడింది
ఈ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు ప్రాథమిక విధులు
ప్రతి పౌరుడు సక్రమంగా బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి/నిర్వర్తించుకోవాలి
కానీ!మన విధివిధానాలు మనకు రాజ్యాంగం అమలులోకి వచ్చి ఇన్నేళ్లయినా
అలా జరగటం లేదు ప్రస్తుత సమాజంలో అంతర్గతంగాను,బహిర్గతంగాను
మత ఘర్షణాలు,కుల వివక్షతలు సామాజిక అసమానతలు వెలుగు చూడటం గమనార్హం
ఇలా జరగటం రాజ్యాంగ విరుద్ధం కలహాలకు ఆజ్యం పోయటమే.!
భిన్నత్వంలో ఏకత్వం మన భారతదేశం దానిని రాజ్యాంగబద్ధంగా ఆమోదించబడ్డది
లౌకిక వాదాన్ని బలపరిచింది
ప్రజాస్వామిక దేశంగా అవతరించింది
ఈ ప్రజాస్వామ్య దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటుకు అర్హులే...
అయితే.. స్వార్థ రాజకీయాలు పెట్రేగి పోవడం వలనే
మత రాజకీయాలు కుల రాజకీయాలు వెలుగులోకి వస్తున్నాయి
డబ్బు విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ.. సీట్లు దండుకోవడం పరిపాటిగా మారింది
చట్టపరంగా చర్యలు తీసుకోవాలి రాజ్యాంగబద్ధంగా ఓటు హక్కును నిర్వర్తించాలి
ఉత్తమమైన నాయకులు వెలుగులోకి వస్తారు
అప్పుడే సమసమాజ స్థాపన జరుగుతుంది
ప్రతి ఏటా రెండు సార్లు జాతీయ పతాక ఆవిష్కరణ జరుపుకుంటాం
మొదటిసారిజి
ఆంగ్లేయల నుండి మనకు స్వతంత్రం వచ్చిన దినముగా 1947 ఆగస్టు 15 రోజున మనం జరుపుకొందము
రెండవసారి రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినముగా 1950 జనవరి 26న జరుపుకొందము
జాతీయ జెండా నీడలో ఎదుగుదాం
రాజ్యాంగ బద్ధంగా ఒదుగుదాం
జెండాను గుండెగా మార్చి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు ఇద్దాం
జై భారత్? జై జై భారత్

**- విజ్ఞాన కళా నేత్రం- కవి రాజా**

## మత సామరస్యానికి ప్రతీక జానపహాడ్ ఉర్సు

సూర్యాపేట :ప్రజాకలం జిల్లా ప్రతినిధి , జనవరి 26



మత సామరుస్యానికి జ రుపుకునే జాన్ వహాడ్ దర్గా ఉర్సు మహెూత్సవం సందర్భంగా నియోజకవర్గ బి.అర్.యస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే శానంపుడి సైదిరెడ్డి శుక్రవారం దర్గా ను సందర్శించి పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకోవడం జరిగినది. గతంలో జాన్ పహాడ్ దర్గా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని గుర్తుచేశారు. జాన్ పహాడ్ సైదన్న ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని ఆకాక్షించారు.

## యువత క్రీడా రంగాల్లో గొప్పగా రాణించాలి

### -క్రికెట్ టీంకు టీషర్టు పంపిణీ చేసిన పిల్లి నిఖిల్ గౌడ్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, వేములవాడ, జనవరి 26 : మారుతున్న కాలానికి అనుగుణంగా నేటి యువత క్రీడా రంగాల్లో గొప్పగా రాణించాలని స్వస్తిక



సెక్యూరిటీస్ సీఈవో,రాజన్న ప్రీమియం లీగ్ ఆర్గనైజర్ పిల్లి నిఖిల్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున వేములవాడ పట్టణంలోని విఎండి 11 క్రికెట్ టీమ్ కు టీషర్టు పంపిణి చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా క్రీడాల పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు.ఉన్నత విద్యను అభ్యసిస్తూనే క్రీడారంగంలో కూడా గొప్పగా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.క్రీడాకారులకు ఎల్లవేళలా సేవలు అందిస్తానని తెలిపారు.క్రీడాకారులకు టీ షర్టు అందజేసిన రాజన్న ప్రీమియం లీగ్ ఆర్గనైజర్ పిల్లి నిఖిల్ గౌడ్ కి విఎండి 11 టీం క్రికెట్ కెప్టెన్ ధను టీం సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.క్రీడా రంగంలో గొప్పగా రాణించి ఉమ్మడి జిల్లాలోనే మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ అధ్వర్యంలో
## గజ్వేల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

గజ్వేల్:26 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలో 75 వ గణతంత్ర దినోత్సవం శుక్రవారం అత్యంత



వైభవంగా జరిగింది. బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, రామ్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పిడ్ చెడ్ వెంకట్ రెడ్డి, గులాం హైదర్ ఇక్బాల్ కొన్నె రాజి రెడ్డి, సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, గాడిపల్లి శ్రీనివాస్,వేణు, బత్తిని నరేష్, మైస విజయ్, నరసింహారెడ్డి వెంకట్ గౌడ్ , మల్లికార్జున చారి, ప్రగతి కాలేజీ విద్యార్థి, విద్యార్థునులు, గజ్వేల్ పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వాడవాడలా రెపరెపలాడిన 'మువ్వన్నెల జెండా'

### - ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
### - జీపీల్లో చివరిసారిగా జెండా ఎగరవేసిన సర్పంచ్లు



ఎల్లారెడ్డి జనవరి 26 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంతో పాటు ఆయా మండలాలు, గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు మదన్మోహన్రావు, సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామ పంచాయతీల సర్పంచులు తమ తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి జెండాకు వందనం చేశారు.

అనంతరం పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్రం సాధించిన తర్వాత తమను తాము పాలించుకునేందుకు అవసరమైన రాజ్యాంగం రూపొందించుకోవడం జరిగిందన్నారు. దీనిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన సంగతి తెలిసిందే. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అతిపెద్ద రాజ్యాంగం అని వారు పేర్కొన్నారు. దీని రచన కోసం సుమారు రెండు సంవత్సరాలకు పైగా సమయం పట్టింది అని తెలిపారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజునే గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు స్వాతంత్ర సమరయోధులు, జాతీయ నాయకుల గురించి విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు, అధ్యాపకులు వివరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన ఆట పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందించారు. గ్రామపంచాయతీలో సర్పంచులు తమ పదవి కాలంలో చివరి జాతీయ పతాక ఆవిష్కరణను చేశారు. ఈ నెలాఖరుతో వారి పదవీకాలం ముగుస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే విజయం నీ బానిస

### - ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
### - విద్యార్థి దశ నుండే జీవిత లక్ష్యాన్ని ఎంచుకోవాలి
### - పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. శివలింగం




దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి జనవరి 26.

గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని ముంగాజీపల్లి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు శివలింగం మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయునితో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన గుర్తు చేశారు. పాఠశాలలో విద్యార్థులు ఉన్నప్పుడు ఉపాధ్యాయుని పాత్ర ఉంటుందని, విద్యార్థులు ఇంటికి వచ్చిన తర్వాత తల్లిదండ్రుల కీలక పాత్ర వహించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి జీవిత లక్ష్యాన్ని విద్యార్థి దశనుండే, చిన్న వయసు నుండి ఎంచుకోని, వాటిని సాధించే దిశగా ప్రయాణించాలని విద్యార్థులకు గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులు ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థుల నృత్య ప్రదర్శన గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. పాఠశాలలో ఏ కార్యక్రమాన్ని నిర్వహించాలన్న తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో పాటు అడిగిన వెంటనే సహకరించిన టెంట్ హౌస్ యాజమాన్యానికి మద్దూరి విజయ్, మన్నె ఎల్లంకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసి అనంతరం వారికి శాలువాతో సన్మానించిన గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వామి, ఎస్ఎంసి చైర్మన్ మన్నె గణేష్, ఉప సర్పంచ్ కృష్ణ, వార్డ్ మెంబర్స్ మద్దూరి జయమ్మ శ్రీనివాస్, మన్నె భాగ్య స్వామి, కొనింటి రాజు, నాగరాజు, మద్దూరి యాదగిరి, మన్నె శ్రీకాంత్, కొన్నింటి నరసింహులు, మన్నె శ్రీనివాస్, కొమ్ము రమేష్, మన్నె ప్రభాకర్, కొన్నింటి కృష్ణమూర్తి, మద్దూరి బిక్షపతి, మన్నె రమేష్, మద్దూరి శ్రీకాంత్, గ్రామ మహిళలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భారత రాజ్యాంగం ఫలాలు అందరికీ అందాలి

### మునిగడప లో ఘనంగా గణతంత్ర వేడుకలు
### మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి మరాటి కృష్ణమూర్తి



గజ్వేల్ నియోజకవర్గం: 26 జనవరి (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం జగదేవ్ పూర్ మండల పరిధిలోని మునిగడప గ్రామంలో గణతంత్ర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి గ్రామపంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్ బాలలక్ష్మి ఐలయ్య, రైతు వేదిక వద్ద ఏ ఈ ఓ భాను, మహనీయుల చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వద్ద మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి మరాటి కృష్ణమూర్తి, మహాత్మా గాంధీ వద్ద కొలిచెల్మ ఐలయ్య, పాల ఉత్పత్తి సహకార సంఘం వద్ద వడ్ల యాదగిరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు కనకయ్య, ఎంపీపీ ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అశోక్ జాతీయ జెండాలు ఎగరవేసి భారత గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. స్వీట్లు పంచుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కనకయ్య అధ్యక్షతన గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాదిగ జర్నలిస్టు పోరం రాష్ట్ర కార్యదర్శి మరాటి కృష్ణమూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగ పలాలు భారతదేశ ప్రజలందరికీ అందినప్పుడే దేశం పురోగతి సాధిస్తుందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి భారత రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. భారతదేశం విభిన్న మతాలు విభిన్న కులాలు తెగలు అందర్నీ కలిపి భిన్నత్వంలో ఏకత్వంగా దేశ ప్రజలందరూ కలిసి ఉండాలని అన్నారు. రాజ్యాంగం ద్వారానే ఈ దేశాన్ని పరిపాలన చేసే అవకాశం భారతదేశ ప్రజలందరికీ ఉందని అలాగే ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి సార్వత్రిక ఎన్నికల ద్వారా ప్రజలు దేశాన్ని పరిపాలించే రాష్ట్రాలను పరిపాలించే నాయకులను ఎన్నుకుంటున్నారని తెలిపారు. రాజ్యాంగ పలాలు అందరికీ అందాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి పదికి పది గ్రేడు లను సాధించాలని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నతమైన స్థానాలను సాధించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలలక్ష్మి ఐలయ్య, ఉప సర్పంచ్ లావణ్య మల్లేశం, వార్డు మెంబర్లు బలరాం, ఉపాధ్యాయులు మధు, పోచయ్య విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## విజయానికి చిహ్నం పద్మ విభూషణ్ చిరంజీవి

### మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జయ కుమార్ గుప్తా

కష్టపడితే ఎంత పెద్ద విజయాన్నైనా అలవోకగా సాధించగలమని పద్మ విభూషణ్ మెగాస్టార్ డాక్టర్ చిరంజీవి నిరూపిస్తూ విజయానికి చిహ్నంగా,



కోట్లాదిమందికి ఆదర్శంగా నిలిచారని జగద్గిరిగుట్ట మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్లకొండ జయ కుమార్ గుప్తా అన్నారు. సినీ రంగంతో పాటుగా సమాజంలో తాను చేస్తున్న సేవలను గుర్తించి 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం చిరంజీవిని పద్మ విభూషణ్ అవార్డుకు ఎంపిక చేసి సత్కరించడం అభిమానులు అందరకి పండుగ రోజు అని అన్నారు. కృషితో నాస్తి దుర్భిక్షం అన్న పదానికి చిరంజీవి నిలువెత్తు నిదర్శనం అని నిరూపించారని, రానున్న రోజుల్లో సినీ రంగంతో పాటుగా సేవా రంగంలో మరిన్ని అవార్డులను, రివార్డులను సొంతం చేసుకోవాలని ఆకాంక్షిస్తూ పద్మ విభూషణ్ పొందిన చిరంజీవికి ఈ సందర్భంగా జయ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### - 164 మంది లబ్ధిదారులకు చెక్కులు
### అందజేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

ఎల్లారెడ్డి జనవరి 26 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని



ఆయా మండలాల కు చెందిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు చెక్కులను పంపిణీ చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన నియోజకవర్గానికి చెందిన 104 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి చేర్చడమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్ డి ఓ ప్రభాకర్, నియోజకవర్గంలోని 8 మండలాల ఎంపీపీలు, జెడ్పిటిసిలు, సర్పంచులు, తహసీల్దారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గవర్నర్ ఇచ్చిన తేనెటి విందుకు హాజరైన ఎమ్మెల్యే మదన్మోహన్

ఎల్లారెడ్డి జనవరి 26 ప్రజా కలం ప్రతినిధి : రాష్ట్ర రాజధాని లోని రాజ్ భవన్లో



శుక్రవారం గవర్నర్ తమిళసై సౌందర్ రాజన్ ఏర్పాటు చేసిన తేనేటి విందుకు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన గవర్నర్ కు నమస్కరించి, ఆప్యాయంగా పలకరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం గవర్నర్ అధికారిక నివాసం రాజుభవన్లో ఎట్ హెూం కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న కానిస్టేబుల్...

ఎల్లారెడ్డి, జనవరి 26, ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కొర్ర వసందేర్ కి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం ఉత్తమ సేవా ప్రశంస పత్రాన్ని అందజేశారు. ప్రజలతో మమేకమవుతూ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు కానిస్టేబుల్ వసేందర్ కు ప్రశంసా పత్రం లభించింది. ఈ సందర్భంగా వసందేర్ మాట్లాడుతూ నా సేవలను గుర్తించి ప్రశంస పత్రాన్ని అందించిన ఉన్నత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రశంసా పత్రం తన విధులను మరింత పట్టుదలతో నిర్వర్తించేందుకు కృషి చేస్తుందన్నారు. ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న వసేందర్ కు డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ శ్రీనివాస్, ఎస్సై గణేష్, కానిస్టేబుళ్లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ, స్థానిక శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి, జడ్పీ చైర్పర్సన్ దపేదర్ శోభరాజు, తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రో. కోదండరాం ను మర్యాదపూర్వకంగా కలసిన టీజేఎస్ నాయకులు

గజ్వేల్: 26 జనవరి 2024 (ప్రజా కలం ప్రతినిధి)

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం ను నియమించిన సందర్భంగా హైదరాబాద్ లో సిద్దిపేట జిల్లా తెలంగాణ జన సమితి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ నీరుడు స్వామి మాట్లాడుతూ ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణ సాధన ధ్యేయంగా పని చేస్తూ, సబ్బండ వర్గాలను ఏకం చేస్తూ, తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీళ్లు నిధులు నియామకాల కోసం జరిగిన పోరాటం లో నిరంతరం పోరాటం చేసిన ఉద్యమ రథసారథి కోదండరాం కి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు ఎమ్మెల్సీగా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ పార్టీ జిల్లా కో కన్వీనర్ అందే ప్రవీణ్, సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షులు కీసర స్వామి, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎం కె ఆర్ మోడల్ హైస్కూల్ లో గణతంత్ర వేడుకలు

కూకట్ పల్లి, జనవరి 26, ప్రజా కలం ప్రతినిధి:

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్ పల్లి లోని ఎం కె ఆర్ మోడల్ హైస్కూల్ లో గణతంత్ర వేడుకలను శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడల్లో విజేతలు గా నిలిచిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన పలు నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.



అనంతరం కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలం తో నేడు మనం స్వేచ్ఛ, స్వాతంత్రాలను అనుభవిస్తున్నామన్నారు. అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తులు మన రాజ్యాంగాన్ని వ్రాశారన్నారు. మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగంగా గుర్తింపు లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం కాశీనాథ్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

గజ్వేల్:26 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ లో కోర్టు ఆవరణలో అదనపు ప్రిన్సిపల్ సివిల్ న్యాయమూర్తి



ప్రియాంక శుక్రవారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని సమాజంలో కుల మత భేధాలు లేకుండా ప్రజలందరికీ సమాన ప్రాథమిక హక్కులను కల్పించిన రోజు ఎన్నో సంస్కృతులు, మరెన్నో ఆచార సంప్రదాయాలు సమానంగా ఒకరికి ఒకరు గౌరవించుకుంటూ రాచరిక పరిపాలనకు స్వస్తి చెబుతూ ప్రజలే తమ నాయకుడిని ఎన్నుకొనే సార్వభౌమాధికార హక్కులతో ప్రజల చేత పరిపాలించ కడుతున్న గొప్ప ప్రజాస్వామ్యం పుట్టిన రోజు భారతదేశ సేవ, అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేస్తూ, మరెన్నో దేశాలకు ఆదర్శంగా నిలవాలని భారతీయులుగా ప్రతి ఒక్కరూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత ను తెలుసుకొని రాబోయే తరాలకు చాటి చెప్పాలని కోరారు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరికృష్ణ, న్యాయవాదులు, ప్రజా ప్రతినిధులు, యువత, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ కాలనీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

గజ్వేల్:26 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ లో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మల్లన్న సాగర్ ముంపు ప్రాంతం గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఆటో యూనియన్ అధ్యక్షులు సి,హెచ్ శ్రీనివాస్, ఆటో యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతి అవార్డు గ్రహీత దేశ బోయిన నర్సింలు మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఆటో యూనియన్



ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది అని ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆటో యూనియన్ వారికి ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ ఆటో యూనియన్ సభ్యులు లక్ష్మణ చారి, కనకయ్య, స్వామి, మల్లేశం, నర్సింలు, ఆంజనేయులు, రవి, స్వామి తదితరులు పాల్గొన్నారు

### ఎల్లారెడ్డి ఐటిఐ కాలేజీని వేరే ప్రాంతానికి తరలిస్తే

# ఊరుకునేది లేదు

### - బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్



ఎల్లారెడ్డి జనవరి 26 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డిలో కొనసాగుతున్న ఐటిఐ ప్రభుత్వ కళాశాల తరలింపునకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నానని ఎల్లారెడ్డి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మాట్లాడుతూ గతంలో ఎల్లారెడ్డికి మంజూరైన ఐటిఐ ప్రభుత్వ కళాశాల అక్రమంగా నిజామాబాదులో నిర్వహించిన సంగతి తెలిసిందే అన్నారు.

కానీ పార్టీలకు అతీతంగా పలు విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి ఉద్యమించి నిజామాబాద్ లో ఉన్న ఐటిఐ ప్రభుత్వ కళాశాలను ఎట్టకేలకు ఎల్లారెడ్డికి తెప్పించిన ఘనత స్థానిక ప్రజలకే దక్కిందన్నారు. అక్కడ ఉన్న కళాశాలను ఎల్లారెడ్డికి తీసుకురావడానికి ఎంత కష్టపడ్డారో ప్రజలు ఇంకా మరువలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా గత ప్రభుత్వంలో ఎల్లారెడ్డిలో నిర్వహిస్తున్నటువంటి ఐటిఐ కళాశాలలో పలు సమస్యలపై అప్పటి ఎమ్మెల్యే జాజాల సురేందర్ దృష్టికి తీసుకు రాగా, వాటిపై వెంటనే స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడారన్నారు. అప్పటికే ఎన్నికల కోడ్ రావడంతో సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగిందని, కానీ ఇప్పుడు కళాశాలను వేరే ప్రాంతానికి తరలిస్తామంటే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. కళాశాలలో నెలకొన్న సమస్యలపై ప్రస్తుత ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టి సారించి వాటిని పరిష్కరించేలా కృషి చేయాలని ఆయన కోరారు.

## కేటీఆర్ ని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నేతలకు లేదు



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, వేములవాడ, జనవరి 26, : మాజీ మంత్రి కేటీఆర్ ను ఉద్దేశించి వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చిన మంత్రి సీతక్క, వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదని వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మంత్రి, విప్ లపై మండిపడ్డారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, పార్టీ సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడంలో విఫలమైందనే విషయాన్ని ఉద్దేశించి కేటీఆర్ గారు ప్రజల పక్షాన మాట్లాడితే..ఆయనపై ఇలా ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేసి, దొరల పాలన ఇంకా నడుస్తుందని అనడం వారి అవివేకానికి నిదర్శమన్నారు. మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ రథసారథి కెసిఆర్ గారు ఆరోగ్యం బాగాలేక విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ప్రమాణ స్వీకారం ఇంకా చేస్తా లేదని మాట్లాడడం సరికాదన్నారు. వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను, పథకాలను అమలు చేయకపోతే ప్రజల పక్షాన ప్రశ్నించే అవకాశం తమకు ఉందని,ప్రజా క్షేత్రంలోనే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను నిలదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి కందుల క్రాంతి కుమార్, కౌన్సిలర్ మారం కుమార్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు,కో ఆప్షన్ మెంబెర్స్, కట్కూరి శ్రీనివాస్,బాబున్, నీరటి మల్లేశం, నాయకులు కొండ కనకయ్య, గోస్కుల రవి, గడ్డం హనుమాండ్లు, పోతు అనిల్, బాబా, దుర్శెటి ప్రేమ్ చారి, రమణారెడ్డి, తుమ్మల దిలీప్ తదితరులు పాల్గొన్నారు...

## రాయపోల్ మండలంలో రెపరెపలాడిన జాతీయ జెండా



దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి జనవరి 26. రాయపోల్ మండలంలోని 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. రాయపోల్ మండల కేంద్రంలో విద్యార్థులు గ్రామ ప్రజలు గ్రామంలోని వీధుల గుండా తిరుగుతూ జాతీయ జెండాను ఎగరవేశారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ దివ్య, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో మునయ్య, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై రఘుపతి, గ్రామ పంచాయతీ వద్ద సర్పంచి మౌనిక రాజరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ బల్ల మహారాజు, ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం దుర్గాప్రసాద్, జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, రైతు వేదిక వద్ద ఏఈఓ ప్రశాంత్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద గ్రామ అధ్యక్షులు స్వామి, బిజెపి పార్టీ కార్యాలయం వద్ద అందిపూర్ రాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద, ఐకెపి గ్రామ సంఘం వద్ద నర్సింలు, ప్రాథమిక పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు అబ్దుల్, అంగన్వాడి సెంటర్ల వద్ద అంగన్వాడి టీచర్లు అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అంబేద్కర్ సేవాసమితి ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ వద్ద అంబేద్కర్ సేవా సమితి సభ్యులు జాతీయ జెండాను ఎగురవేశారు. కేజీబీవీ పాఠశాల వద్ద ఎస్ఓ సుగంధలత జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని ఆయా గ్రామాల వద్ద గ్రామ సర్పంచులు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. గాంధీ విగ్రహం వద్ద జెండాను ఎగురవేశారు. కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలకు ఆకర్షితులయ్యారు. పాఠశాలలో జరిగిన క్రీడా పోటీలో పొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, మండల కోఆప్షన్ సభ్యులు పర్వేజ్ అహ్మద్, ఎస్ఎంసి చైర్మన్ కొంగరి శ్రీనివాస్, ఆర్ఐ భాను ప్రకాష్, గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్, టిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అనుమండ్ల రాజిరెడ్డి, బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు బాగన్న గారి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తుగారి కిష్ట రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు గౌడ్, రంగారెడ్డి మాజీ సర్పంచ్ సింగరబోయిన స్వామి, పూర్వ విద్యార్థులు, కొంగరి శ్రీనివాస్, మంగలి నరేష్, పాఠశాల ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉత్తమ ప్రతిమ కల్పించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

## రాంసాగర్ గ్రామ ప్రజలకు కనువిప్పు అవగాహన

### - రాయపోల్ ఎస్సై రఘుపతి

దుబ్బాక / రాయపోల్ ప్రజా కలం ప్రతినిధి నవంబర్ 26. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ గ్రామంలో కనువిప్పు కార్యక్రమాన్ని సిద్దిపేట కమిషనరేట్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపోల్ సబ్ ఇన్స్పెక్టర్ రఘుపతి మాట్లాడుతూ సైబర్ నేరగల్లు ఎలా మోసం చేస్తున్నారో ఫోన్లోకి ఓటీపీ వచ్చిందని, ఓటిపి చెప్పమని అన్న వెంటనే బ్యాంకులోని అమౌంటు ఖాళీ అవుతుంది, బ్యాంకులో నుండి ఏ మేనేజర్ ఫోన్ చేయరు. ఎవరైనా ఫోన్ చేసి ఓటిపి చెప్పమని అడిగిన చెప్పకూడదు. బాల్య వివాహాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎక్కువ ప్రమాదాలు టు వీలర్ వాహనాల ద్వారానే జరుగుతున్నాయి అని ఆయనే తెలియజేశారు. తల్లిదండ్రులు చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు. ముఖ్యంగా గ్రామానికి యువత గంజాయి,



డ్రగ్స్, మద్యం వైపు వెళ్లకూడదని, నేటి సమాజానికి యువత ఎంతో అవసరమని, యువత ఒక దిక్సూచిగా నిలవాలని యువతను కోరారు. గ్రామంలోని ఎవరికైనా ఎటువంటి సమస్య వచ్చినా 100 కు డయల్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజిరెడ్డి, నాయకులు కొండారి గణేష్,పోలీస్ కళాజాత సిబ్బంది, వార్డ్ మెంబర్ రమేష్ దుర్గయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మైనంపల్లి హనుమంతరావు

మల్కాజిగిరి,జనవరి26,(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి నియోజకవర్గంలోని మల్కాజిగిరి చౌరస్తా,నేరేడ్మెట్ డివిజన్ పరిధిలో నేరేడ్మెట్ చౌరస్తా,యాప్రాల్ తదితర ప్రాంతాలలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ



వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నియంత కుటుంబ పాలన లేదని రాజ్యాంగాన్ని కాపాడే పార్టీ అధికారంలో ఉందన్నారు. ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్,జిఎన్ వి సతీష్ కుమార్,పిట్టల శ్రీనివాస్,బి కే శ్రీనివాస్,జి డి సంపత్ గౌడ్, వినోద్ యాదవ్,జీడి సత్యనారాయణ గౌడ్,కొండా గౌడ్,నరేందర్ గౌడ్,చాకో, సనాది శంకర్,రామ్దాస్, సత్యమూర్తి,బాబు, సత్యనారాయణ,ఎస్ఆర్ ప్రసాద్,శ్యామ్ రావు, సుమలత యాదవ్,పుష్పలత శారద,నాగరాజు,ప్రసాద్ యాదవ్,పివి సత్యనారాయణ,సిరిగిరి రాజు,చెన్నారెడ్డి,పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కార్పొరేటర్

మల్కాజిగిరి,జనవరి26, (ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజ్గిరి నియోజకవర్గం గౌతమ్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో



స్థానిక కార్పొరేటర్ మేకల సునీతరామ్ యాదవ్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పార్టీ నాయకులు మేకల రామ్ యాదవ్,పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## క్యాంపు కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

గజ్వేల్:26 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలో 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేసిన ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి. గణతంత్ర దినోత్సవం ఘనంగా చేసుకోవడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ సందర్భంగా యావత్ భారతదేశం, యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఈ గణతంత్ర దినోత్సవ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గాంధీజీ కలలు కన్న టువంటి గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేస్తూ సాకారం చేశారన్నారు. గత తెలంగాణ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అన్ని హంగులతో అభివృద్ధి జరిగిందన్నారు. గ్రామాలు అన్ని విధాలుగా ఆర్థికంగా బలోపేతం అయ్యాయని తెలిపారు. అదేవిధంగా గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. నిరక్షరాస్యతను పూర్తిగా తొలగించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలు మైనార్టీ పాఠశాలలు కళాశాలలు మెడికల్ కాలేజీలు ఎడ్యుకేషన్ లాంటి నిర్మాణాలు చేసి ఉచితంగా నాణ్యమైన విద్యను అందించిన ఘనత గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ ది అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో బాలికలు మరియు బాలుర విభాగంలో కేజీ నుంచి పీజీ వరకు ఎడ్యుకేషన్ హబ్, ఫారెస్ట్ కళాశాల అగ్రికల్చర్ యూనివర్సిటీ ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఐ ఓ సి బిల్డింగ్ మున్సిపల్ కార్యాలయం మహతి ఆడిటోరియం అర్బన్ పార్క్ పాండవుల చెరువు సుందరీకరణ రింగ్ రోడ్డు, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ లాంటి ఎన్నో రకాల నిర్మాణం చేసి గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ ది అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి, గజ్వేల్ జడ్పిటిసి పంగ మల్లేశం, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కియోద్దీన్, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్, సీనియర్ నాయకులు కాజా విరాసత్ అలి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వార్డు కమిటీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

గజ్వేల్:26 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)



75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల గజ్వేల్ లో శుక్రవారం జెండా వందన కార్యక్రమం జరిగింది. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులతో పాటు యోగ కరాటే డాన్సస్ కార్యక్రమాలు కూడా నిర్వహించారు యోగాతో డాన్స్ ముఖ్యంగా అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ హరినా పవన్ తో పాటు ప్రబంధ కారుణ్య సభ్యులైనటువంటి డాక్టర్ ఆకుల నరేష్ బాబు, పద్మజ్యోతి, దేశబోయిన నరసింహులు, మొదలగు కమిటీ సభ్యులు మరియు హైందవ సమాజానికి సంబంధించినటువంటి కార్యకర్తలు పాల్గొని, విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యము తెలియపరచి, బహుమతి ప్రధానం చేయడం జరిగింది.